Tata starts tech transformation with yoga wearables

Bangalore, April 28

India's largest conglomerate leads the nation in industries from steel to software. The Tata Group now wants to add wearables to the list.

It's developing wrist devices for two very distinct markets: yoga enthusiasts and factory workers. One's a watch that tracks breathing patterns, alertness and other metrics key to practitioners of the ancient discipline. Another will detect falls or other mishaps on plant floors, and is currently being tested among crane workers at Tata Steel.

The pair of devices symbolise how the 148-year-old conglomerate is trying to place innovation at the heart of a sprawling empire of 100-plus companies, including Tata Consultancy Services and Tata Motors. It's betting big on a series of emergent technologies like graphene for phones, hydrogen fuel cells and drones, though it's starting small.

"We are going back to the basics with our yoga wearable. Users can stop many lifestyle diseases at their very onset," said Gopichand Katragadda, group chief technology officer of Tata Sons, which finances and promotes the Mumbai-based group's various units. "We have the technology to develop different kinds of wearables and we want to bring Made in India products into the market."

Katragadda, formerly chairman of General Electric's John F. Welch Technology Centre in Bangalore, became Tata Sons' first CTO in 2014 with a mandate to transform the group, which generates more than $100 billion of revenue a year, into one of the world's 10 most innovative companies.

He's since assembled a team of 50 to work with the technology arms of the largest Tata units, including TCS and Tata Motors, on areas from energy and wellness to digital consumer products. Underscoring the importance of his role, he reports directly to Tata Sons chairman Cyrus Mistry.

Wearables represent the initial fruit of his endeavours. Tata hopes the devices will catch on alongside mass adoption of fitness trackers, 'smart' clothing and eyewear around the world. Global shipments of wearables could surpass 200 million by 2019 from 80 million in 2015, according to market research firm, IDC.


Tata hopes to place technology at the heart of group strategy

Yoga wearables are a relatively novel but growing subsegment. For instance, Sydney-based Wearable Experiments unveiled Nadi yoga pants at the Consumer Electronics Show in January. They're lined with sensors and designed to correct yoga postures like the Downward Dog through gentle vibrations.

"In India, which is a growing market for wearables, the attachment to the Tata brand is so huge that it can drive solid user adoption," said Tarun Pathak, senior analyst for devices and ecosystems at Counterpoint Research. "But at the end of the day, the design, battery life and price point will come into play."

Bloomberg

China passes law imposing controls on foreign NGOs

Beijing, April 28: China passed a controversial new law Thursday giving police wide-ranging powers over overseas charities and banning them from recruiting members or raising funds in the country, prompting an immediate outcry.

The law on overseas non-governmental organisations (NGOs) has provoked concerns from charities and foreign governments that it hands police discretionary powers amid a government crackdown on civil society.

It was approved almost unanimously by a committee of the Communist-controlled National People's Congress (NPC), spokesman He Shaoren told reporters, with 147 votes in favour and only one against.

At least 1,000 foreign NGOs are thought to operate in China, including development charities such as Save the Children, advocacy groups including Greenpeace, chambers of commerce and university centres.

The law, which comes into force in January, gives police the right to approve the registration of all foreign NGOs, according to a text distributed by the NPC.

Police will revoke the registration of any organisation which "damages national interests" or "threatens society's interests," it said.

Any groups committing actions deemed "separatist" or "subverting of state organs" will also be banned, as will those which "spread rumours". *PTI*

Indra Nooyi, Nadella, Bhavesh Patel among highest paid CEOs in world

New Delhi, April 28: As many as three Indian origin persons have been named among 100 highest-paid CEOs globally with Pepsi's Indra Nooyi and LyondellBasell's Bhavesh Patel making it to the top ten list compiled by Equilar.

Chemicals company LyondellBasell Industries' top executive Bhavesh V Patel was ranked sixth on the list with a total compensation of $24.5 million, while Nooyi, the CEO of PepsiCo was ranked eighth on the list with a total pay of $22.2 million.


(From Left to Right) Satya Nadella, Bhavesh V Patel, Indra Nooyi

Satya Nadella, the CEO of Microsoft was ranked 26th on the list of 100 highest-paid CEOs with a total compensation of $18.3 million. The overall list was topped by Mark V Hurd and Safra A Catz of Oracle with both boasting a total compensation of $53.2 million.

Others on the top 10 include, Robert A Iger of Walt Disney ($43.5 million), David M Cote of Honeywell International ($33.1 million), General Electric's Jeffrey R Immelt ($26.4 million), Randall L Stephenson of AT&T ($22.4 million), Rupert Murdoch of Twenty-First Century Fox ($22.2 million) and James P Gorman of Morgan Stanley ($22 million).

PTI

ఎన్నికల కోసమే టీఆర్ఎస్ ప్లీనరీ

రాష్ట్రంలో ప్రతిపక్షం లేకుండా చేసేందుకు కుట్ర

- ఫిరాయింపులతో ప్రజాస్వామ్యం ఖూనీ : బీవీ రాఘవులు
- సీపీఐ(ఎం) అభ్యర్థి పోతినేని నామినేషన్ దాఖలు


సభలో మాట్లాడుతున్న సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు రాఘవులు

నవతెలంగాణ-ఖమ్మం ప్రతినిధి

ఖమ్మంలో జరిగిన టీఆర్ఎస్ ప్లీనరీ పాలేరు ఉప ఎన్నిక ప్రచారంగా వాడుకున్నారని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు విమర్శించారు. పాలేరు ఉప ఎన్నికకు వామపక్షాల బలపరిచిన అభ్యర్థిగా సీపీఐ(ఎం) తరపున పోటీ చేస్తున్న పోతినేని సుదర్శన్‌రావు గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా సీపీఐ నేత ఎండీ మౌలానా, సీపీఐ(ఎం)నేత బత్తుల లెనిన్ అధ్యక్షతన ఖమ్మంలో జరిగిన సభలో బీవీ రాఘవులు మాట్లాడుతూ.. టీఆర్ఎస్ నేతలు పార్టీ ప్లీనరీపై ఉన్న శ్రద్ధ పేదలపై లేదని విమర్శించారు. ఒకవైపు రాష్ట్రంలో తీవ్ర కరువు అలుముకుని ఉండగా ఏ ఒక్క గ్రామంలోనూ టీఆర్ఎస్ నేతలు పర్యటించి పేదలను పలుకరించిన పాపాన పోలేదన్నారు. ప్లీనరీలో రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న కరువుపై ఎలాంటి చర్చ జరుపకపోవడం విచారకరమన్నారు. కేవలం ప్లీనరీ పెట్టి ఎన్నికల ప్రచారం చేపట్టినట్టుగా తీర్మానాలకే పరిమితమయ్యారని విమర్శించారు. కరువుతో పేదలు పనులు లేక వలసలు వెళ్తుంటే పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతూ ప్రజాప్రతినిధులను సంతల్లో పశువుల్లా కొంటున్నారని అన్నారు. ఫిరాయింపులకు పాల్పడుతూ టీఆర్ఎస్ నేత కేసీఆర్ రాజకీయ పునరేకీకరణ అనే పేరు పెట్టారని విమర్శించారు. తెలంగాణలో ప్రతిపక్షం అనేది లేకుండా చేయాలని టీఆర్ఎస్ కుట్రలు చేస్తోందన్నారు. ఇప్పటికే 22 మంది వివిధ పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలను టీఆర్ఎస్‌లో చేర్చుకున్నారని అన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీగా కాంగ్రెస్ విఫలమైందన్నారు. కనీసం టీఆర్ఎస్‌ను విమర్శించేందుకు కూడా సాహసం చేయలేకపోవటం బాధాకరమని రాఘవులు ఆరోపించారు. ఓటుకు నోటు కేసులో ఇరుక్కున్న టీడీపీ, టీఆర్ఎస్ వైఫల్యాలపై ప్రశ్నించే స్థితిలో కూడా ఆపార్టీ లేదన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టేది కమ్యూనిస్టులేనన్నారు. అందుకే పాలేరులో 9 వామపక్ష పార్టీలు బలపర్చిన సీపీఐ(ఎం) అభ్యర్థి పోతినేని సుదర్శన్‌రావును గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. మిషన్ కాకతీయ చెరువు పనులను గ్రామీణ ప్రజలకు కల్పిస్తే ఇంత కరువు ఉండేది కాదన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాల పేరు చెబుతూ ఊదరగొడుతున్న టీఆర్ఎస్ పాలకులు ఏ పథకంలోనూ ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. ఎంతమంది దళితులకు మూడెకరాలు పంచారో చెప్పాలన్నారు. మెదక్ జిల్లా ఖానాపూర్‌లో బోనాలు ఎత్తే విషయంలో దళితులకు అవకాశం ఇవ్వలేదన్నారు. దళితులకు ఒక పక్క అన్యాయం జరుగుతుండగా మరోవైపు అంబేద్కర్ వేడుకలు జరుపుతున్నామని ప్రకటిస్తూ వారిని మోసం చేస్తున్నారని అన్నారు.

ఎవరి సత్తా ఏంటో పాలేరులో తేల్చుకుందాం : పువ్వాడ

పాలేరు నియోజకవర్గంలో టీఆర్ఎస్ సత్తా ఏంటో కమ్యూనిస్టుల సత్తా ఏంటో తేల్చుకుందామని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పువ్వాడ నాగేశ్వరావు సవాల్ విసిరారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతూ టీఆర్ఎస్ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందన్నారు. ప్లీనరీలో టీఆర్ఎస్ నేత కేసీఆర్ మాట్లాడుతూ.. కోటి ఎకరాలకు సాగు నీరు అందిస్తామని చెప్పటం తనను విస్మయానికి గురిచేసిందన్నారు. ఎన్ని మాటలు చెప్పినా పది జిల్లాల్లో 60 లక్షల మించి సాగులోకి రాదని పువ్వాడ అభిప్రాయపడ్డారు. కమ్యూనిస్టులు ఉమ్మడిగా పోటీ చేసినప్పుడల్లా విజయం సాధించామని పువ్వాడ గుర్తుచేశారు.

పాలేరులో మీ ఆటలు సాగవు : తమ్మినేని వీరభద్రం

ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో వచ్చిన గెలుపు చూసి టీఆర్ఎస్ ఖమ్మంలోనూ గెలుస్తామని ధీమాగా ఉందని, పాలేరు ఉప ఎన్నికలో వారి ఆటలు సాగబోవని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ప్రస్తుతం టీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను కొనుగోలు చేస్తూ పొంగిపోతున్నదని విమర్శించారు. రాష్ట్రంలో రూ.1.30 లక్షల కోట్ల వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన టీఆర్ఎస్ కరువు దృష్ట్యా ఆ నిధులను ఖర్చు చేయాలని ఎన్ని సార్లు విన్నవించినా పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. కరువుతో ఉన్న ఊళ్లను వదిలి రైతులు, కూలీలు పట్టణాలకు వలసలు పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కరువు కాలంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అంబలికేంద్రాలు ప్రారంభించామన్నారు. మైనార్టీలకు 12శాతం రిజర్వేషన్ల ఊసేలేదన్నారు. తుమ్మల నాగేశ్వరరావు గడిచిన రెండేండ్లలో ఒక్కరికైనా డబుల్‌బెడ్‌రూం ఇల్లు ఇచ్చారా? అని ప్రశ్నించారు.

తుమ్మల పెద్దపాలేరు ఎలా అవుతారు..?: సీపీఐ నేత కూనంనేని

తనను గెలిపిస్తే పాలేరు నియోజక వర్గ ప్రజలకు పెద్దపాలేరుగా పని చేస్తానని చెప్పిన తుమ్మల తాను పాలేరు కాకున్నా ఓట్లేసిన ప్రజలను మాత్రం ఐదేండ్లపాటు పాలేర్లుగా మార్చుతారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కమ్యూనిస్టుల ఐక్యతకు పోతినేని గెలుపు నాంది పలకాలన్నారు. తుమ్మల ఓటమి ఖాయమన్నారు. సీమాంధ్ర పాటపాడిన తుమ్మలకు కేసీఆర్ ఎలా మంత్రి పదవి ఇచ్చారని ప్రశ్నించారు. అనంతరం భద్రాచలం ఎమ్మెల్యే సున్నంరాజయ్య, ఎంసీపీఐ నేత అశోక్, ఎస్‌యూసీఐ నేత మురహరి, ఆర్ఎస్‌పీ నేత జానకి రాములు, సీపీఐ జిల్లా కార్యదర్శి భాగం హేమంతరావు, పాలేరు ఎన్నికల ఇన్‌చార్జి బి.వెంకట్, అభ్యర్థి పోతినేని సుదర్శన్‌రావు, ఫార్వర్డ్ బ్లాక్ నేత వేణు, తదితరులు మాట్లాడారు. వామపక్షపార్టీల నేతలు పోన్నం వెంకటేశ్వర్లు, సున్నా నాగేశ్వర్రావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, పాలేరు డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోతినేని నామినేషన్ దాఖలు

సభ అనంతరం ర్యాలీగా వెళ్లి సీపీఐ(ఎం) అభ్యర్థి పోతినేని సుదర్శన్‌రావు నామినేషన్ దాఖలు చేశారు. సభ ప్రాంగణం నుండి సాయిరాం థియేటర్ రోడ్ మీదుగా తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ సాగింది. అనంతరం ఎన్నికల అధికారి శంకర్‌కు పోతినేని నామినేషన్ పత్రాలను అందజేశారు.

ప్రయివేట్ కళాశాలల్లో పోలీసు తనిఖీలు వద్దు

- హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు
- డీజీపీ, పోలీసుల ప్రమేయం ఎందుకు
- విద్యాశాఖపై నమ్మకం తగ్గుతుంది కదా ! : జస్టిస్ సంజయ్‌కుమార్

హైదరాబాద్ : ప్రయివేటు కళాశాలల్లో రికార్డులను తనిఖీ చేసే బాధ్యతలను పోలీసులకు అప్పగించడాన్ని ఉమ్మడి హైకోర్టు తప్పుబట్టింది. అందుకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను నిలుపుదల చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి విచారణను న్యాయమూర్తి జస్టిస్ పి.వి సంజయ్‌కుమార్ శుక్రవారానికి వాయిదా వేశారు. పోలీసులతో డిగ్రీ కళాశాలలను తనిఖీ చేయించడాన్ని సవాల్ చేస్తూ భవిత డిగ్రీ కళాశాలతో పాటు మరి కొన్ని కళాశాలల యాజమాన్యాలు దాఖలు చేసిన పిటిషన్లను న్యాయమూర్తి జస్టిస్ సంజయ్‌కుమార్ విచారించారు. పిటిషనర్ల తరఫున న్యాయవాది ఎస్ శ్రీరామ్ వాదనలు వినిపించారు. ప్రభుత్వ ఏపీ విద్యాచట్టం, 1982 కి వ్యతిరేకంగా ఉన్నాయని, అంతేగాక 1988 ఫిబ్రవరి 2 న జారీ చేసిన జీవోఎం నంబర్ 32 కి విరుద్ధంగా ఉన్నాయని నివేదించారు. ఈ నెల 8 నుంచి పోలీసులతో తనిఖీలు చేయించడం ప్రారంభించిందని విన్నవించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి జోక్యం చేసుకున్నారు. పోలీసులతో విద్యాసంస్థలను తనిఖీ చేయించడం పట్ల ఆయన ఆశ్చర్యం వ్యక్తంచేశారు. ఈ విధంగా చేయడం వల్ల విద్యాశాఖపై విద్యార్థులు, తల్లిదండ్రులు నమ్మకం కోల్పోతారని వ్యాఖ్యానించారు. పోలీసులు క్యాంపస్‌లో ప్రవేశించిన సందర్భంగా వారెందుకు వచ్చారో అని పిల్లలు అనుకోరా ? అనే అనుమానాలు తలెత్తవా ? డీజీపీ, పోలీసుల ప్రమేయం ఎందుకు ? ఈ విషయమై మీ సమాధానం ఏంటని ప్రభుత్వ న్యాయవాది ఎ సంజీవ్‌కుమార్‌ను ప్రశ్నించారు.

ఈ వ్యవహారంపై ప్రభుత్వ సూచనలు తెలుసుకునేందుకు శుక్రవారం వరకు గడువు ఇవ్వాలని న్యాయవాది అభ్యర్థించారు. ఆయన అభ్యర్థనను న్యాయమూర్తి అంగీకరించి విచారణను శుక్రవారానికి వాయిదా వేశారు.

టెట్, ఎంసెట్ బహిష్కరణ

రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ వచ్చేనెల 1న టెట్, 2న ఎంసెట్ రాతపరీక్షలను బహిష్కరిస్తున్నామని తెలంగాణ ప్రయివేటు విద్యాసంస్థల జేఏసీ ప్రకటించింది. టెట్, ఎంసెట్ రాతపరీక్షల పరీక్షా కేంద్రాలను ఉపసంహరించుకున్నట్టు తెలిపింది. గురువారం తెలంగాణ ప్రయివేటు విద్యాసంస్థల జేఏసీ నాయకులు ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డితో భేటీ అయ్యారు. ప్రయివేటు విద్యాసంస్థలపై పోలీసు తనిఖీలకు ప్రభుత్వం సిద్ధం చేస్తుండడాన్ని వారి వద్ద ప్రస్తావించినట్టు తెలిసింది.

వడదెబ్బతో 30 మంది మృతి

నవతెలంగాణ-యంత్రాంగం

వడదెబ్బతో రాష్ట్రంలో 30 మంది గురువారం మృతి చెందారు. మెదక్ జిల్లా దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్‌లో గ్రామానికి చెందిన కాసులాబాద్ బాలయ్య (70) ఉపాధి హామీ కూలీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో ఎండ తీవ్రత పెరగడంతో పని ప్రారంభించిన కొద్దిసేపటికే కుప్పకూలాడు. మిగతా కూలీలు గమనించి 108కి సమాచారమిచ్చారు. వాహనం చేరుకునేలోగా పరిస్థితి విషమించి మృతి చెందాడు. జగదేవపూర్ మండలం ఇటిక్యాలకు చెందిన ఎర్రోళ్ల రాములు (46) కూలీ పనులకెళ్లాడు. ఈ క్రమంలో బుధవారం సాయంత్రం అస్వస్థతకు గురై మృతి చెందాడు. చిన్నశంకరంపేట మండలం కొర్విపల్లి తండాకు చెందిన లునావత్ విఠల్‌నాయక్ (45) వ్యవసాయ పొలంలో పనులు చేస్తూ తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. కుటుంబ సభ్యులు వెంటనే తూప్రాన్‌లోని ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించి మృతిచెందాడు. పెద్దశంకరంపేట మండలం బద్దారం గ్రామానికి చెందిన మాణమ్మ(62) మధ్యాహ్నం వడగాలులతో అస్వస్థతకు గురై మృతిచెందింది. మెదక్ మండలం సర్దనకి చెందిన కమ్మరి విశ్వనాథం (68) ఆసరా పింఛన్ కోసం మెదక్ ఏపీజీవీ బ్యాంకుకెళ్లాడు. పింఛన్ తీసుకుని వస్తుండగా ఎండదెబ్బ తగలడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. పరిస్థితి విషమించి రాత్రి మృతిచెందాడు. దుబ్బాక మండలం ఎనగుర్తికి చెందిన కొయ్యాడ నర్సింలు(36) గీత కార్మికుడు వడదెబ్బకు గురయ్యాడు. గాంధీ ఆస్పత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. వరంగల్ జిల్లా గణపురం మండల కేంద్రానికి చెందిన మాచర్ల లక్ష్మి(60) వడదెబ్బతో మృతిచెందింది. నర్సింహులపేటకు చెందిన నీరుటి నర్సయ్య(60) పశువులు మేపడానికి వెళ్లి తీవ్రమైన అస్వస్థతకు గురై మృతిచెందాడు. మద్దూరు మండలం లద్నూర్‌కి చెందిన మల్లారపు మల్లయ్య(70) వడదెబ్బకు గురై మృతి చెందాడు. చెన్నారావుపేట మండలం అమీనాబాద్‌కు చెందిన ముస్కు ఇస్తారి(70), మొగులోజు రాజమౌళి (60) వ్యవసాయ బావుల వద్దకు పనుల నిమిత్తం వెళ్లారు. తిరిగి ఇంటికి రాగానే వాంతులు, విరోచనాలు చేసుకుని మృతిచెందారు. గూడూరు మండలం బొల్లెపెల్లి పర్శనాయక్‌తండాకు చెందిన బానోతు బుచ్చమ్మ(100) వడదెబ్బతో మృతిచెందింది. శాయంపేట మండలం మైలారం గ్రామానికి చెందిన మంద సారయ్య (70) పొయ్యి కట్టెల కోసం అడవికి వెళ్లాడు. ఇంటికి వచ్చాక సొమ్మసిల్లి పడి మృతిచెందాడు. ములుగు మండలం పత్తిపల్లి మాజీ సర్పంచ్ బుర్రి కొమ్మాలు(60) వడదెబ్బకు గురయ్యాడు.

ఖమ్మం జిల్లా సుజాతనగర్‌కు చెందిన గండమాల శ్రీనివాస్(37) స్థానిక పంచాయతీ కార్యాలయంలో వర్కర్‌గా పనిచేస్తున్నాడు. రెండు రోజుల కిందట వడదెబ్బకు గురై చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతిచెందాడు. సీపీఐ(ఎం)లో చురకైన కార్యకర్తగా పనిచేస్తున్నాడు. కొత్తగూడెం బూడిదగడ్డకు చెందిన ఎండి.సాధిక్(65), బయ్యారం మండల కేంద్రానికి చెందిన దేవరకొండ భద్రమ్మ(97) వడగాడ్పులకు తాళలేక మృతిచెందారు. సత్తుపల్లి జవహర్‌నగర్‌కు చెందిన పూచి పెద వెంకటేశ్వర్లు (67) కరెంట్ బిల్లు చెల్లించి తిరిగి వస్తూ గుడిపాడు రోడ్డులో చెట్టు కింద కూర్చున్నాడు. అక్కడే కుప్పకూలి చనిపోయాడు. బూర్గంపాడు గౌతమీ పురం కాలనీకి చెందిన కొమరవెల్లి శంకర్ (65), మునలి మడుగుకు చెందిన టి.రాములమ్మ (60) వడ దెబ్బకు గురై మృతి చెందారు. దమ్మపేట మండలం సీఐటీయు సీనియర్ నాయకుడు యడవల్లి సూరయ్య (65) తీవ్ర అనారోగ్యంతో పాటు వడదెబ్బ తగలడంతో మృతిచెందారు. కరీంనగర్ జిల్లా సిరిసిల్ల మండలం చంద్రంపేటకు చెందిన వీరవేని కొమురయ్య(70) పొలం వద్దకెళ్లి అస్వస్థతకు గురయ్యాడు. పరిస్థితి విషమించడంతో మృతిచెందాడు. సిరిసిల్ల శాంతినగర్‌కు చెందిన వంగపెల్లి నాగరాజు ట్రాక్టర్‌పై దినసరి కూలిగా పనిచేస్తున్న క్రమంలో వడదెబ్బకు గురయ్యాడు. స్థానిక ఏరియా ఆస్పత్రిలో చికిత్సపొందుతూ పరిస్థితి విషమించి రాత్రి మృతి చెందాడు. వెల్గటూర్ మండలం కప్పారావుపేటకు చెందిన ఆరెల్లి రాజయ్య(70) మామిడితోటకు కాపలా ఉంటున్నాడు. తీవ్ర అస్వస్థతకు గురై మృతిచెందాడు. నల్లగొండ జిల్లా కేతెపల్లి మండలంలోని భీమారం గ్రామానికి పన్నీరు నాగయ్య(65), యాదగిరిగుట్ట మండలంలో చొల్లేరుకు చెందిన డొంకెన రామయ్య(60), మల్లాపురానికి చెందిన తుర్కపల్లి చంద్రయ్య(50) వడదెబ్బతో మృతిచెందారు. మహబూబ్‌నగర్ జిల్లా అలంపూర్ మండలం లింగన్ వాయికు చెందిన అడ్డాకుల రాజు (65), నిజామాబాద్ జిల్లా లింగంపేట్ మండలం రాంపల్లి తండాకు చెందిన దెగావత్ దోద్యా (51), ఆదిలాబాద్ జిల్లా ఖానాపూర్‌కు చెందిన మాజీ వార్డుసభ్యుడు గంగ నర్సాగౌడ్ (68)వడదెబ్బతో మృతి చెందారు.

ఎస్ఐ పోస్టుల పరీక్షలో 50.79 శాతం ఉత్తీర్ణత

ఎస్ఐ ఫలితాలను విడుదల చేస్తున్న డీజీపీ అనురాగ్ శర్మ తదితరులు

ఎస్ఐ కమ్యూనికేషన్స్‌లో 16 శాతమే

- జూన్‌లో అభ్యర్థులకు శారీరక పరీక్షలు
- ఎస్ఐ ప్రిలిమ్స్ ఫలితాలను విడుదల చేసిన డీజీపీ

నవ తెలంగాణ, ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో 532 సబ్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీ ప్రక్రియలో తొలి ఘట్టం ముగిసింది. ఎస్ఐ అర్హత పరీక్షలో నెగ్గిన అభ్యర్థుల ఫలితాలను రాష్ట్ర డీజీపీ అనురాగ్‌శర్మ గురువారం తన ఛాంబర్‌లో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్మన్ జె.పూర్ణచంద్రరావుతో పాటు పలువురు అధికారులు ఉన్నారు. పరీక్ష రాసిన అభ్యర్థులలో 50.79 శాతం పాసయ్యారని డీజీపీ ప్రకటించారు. మొత్తం 1,86,319 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా ,అందులో 93.02 శాతం పరీక్ష రాశారు. వీరిలో 88,875 మంది అభ్యర్థులు తదుపరి పరీక్షలకు అర్హతను సాధించారు. ఎస్ఐ కమ్యూనికేషన్ పోస్టులకు కేవలం 16 శాతం మాత్రమే అభ్యర్థులు పాసయ్యారు. ఈ పోస్టులకు 10,584 మంది హాజరు కాగా 1709 మంది పాసయ్యారు. ఎస్ఐ సివిల్ పరీక్షలో పాసైన వారిలో 79,854 పురుషులు కాగా మహిళలు 9,021 ఉన్నారు. ఇక రీజియన్ల వారీగా హైదరాబాద్, రంగారెడ్డి రీజియన్ 2 నుంచి అత్యధికంగా అభ్యర్థులు 12361 మంది క్వాలిఫై అయ్యారు. కాగా అతి తక్కువగా మెదక్ లో 2941 మంది ఉత్తీర్ణులయ్యారు. అదిలాబాద్ నుంచి 3504, కరీంనగర్ జిల్లా 10917,ఖమ్మం జిల్లా 8157,మహబూబ్‌నగర్ జిల్లా 5224,నల్లగొండ జిల్లా 7695, నిజామాబాద్ జిల్లా 3584, హైదరాబాద్,రంగారెడ్డి రీజియన్ 1 నుంచి 6527, హైదరాబాద్,రంగారెడ్డి రీజియన్ 3 నుంచి 15069, హైదరాబాద్,రంగారెడ్డి రీజియన్ 4 నుంచి 2967, వరంగల్ జిల్లా 9929 మంది అభ్యర్థులు ప్రిలిమ్స్ లో నెగ్గారు. కాగా వీరికి జూన్ నెలలో ఫిజికల్ మేజర్ మెంట్ టెస్ట్(పీఎంటి), ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్(పీఈటీ) టెస్ట్‌లను నిర్వహించబోతున్నట్టు పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్మన్ పూర్ణచంద్రరావు తెలిపారు. అలాగే అభ్యర్థులు ఐదు వేల రూపాయలు చెల్లించి తమ ఓఎమ్మార్ పేపర్లను స్వయంగా చూసుకోచ్చని ఆయన తెలిపారు.

నార్లాపూర్‌లో నేడు మంత్రి హరీశ్ పర్యటన

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు శుక్రవారం నార్లాపూర్‌లో ప్రారంభం కానున్నాయి. ఉదయం 9 గంటలకు నీటిపారుదల శాఖ మంత్రి టి. హరీశ్‌రావు హెలీకాప్టర్‌లో అక్కడికి చేరుకుని లాంఛనంగా పనులను ప్రారంభించనున్నారు. ఆ తర్వాత గోపాల్‌పేట్ మండలంలోని యేదుల రిజర్వాయర్ పనులను ఆయన ప్రారంభించి అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగసభలో మాట్లాడతారు తీగలపల్లిలో మధ్యాహ్నం పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ పనులను మంత్రి ప్రారంభిస్తారు.

సవరణ

"డా.బి.ఆర్.అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ళ సుజల స్రవంతి ప్రాజెక్టు" యొక్క భాగంగా మెదక్ జిల్లా యొక్క చిన్న కోడూర్ మండలములో రామంచ మరియు మల్యాల (ప్రధాన ఎడమ కాలువ) నిర్మాణము కొరకు నిర్ణయించనైనది. గ్రామ రైతుల భూములు అవసరమైనవి. ఇట్టి గ్రామ రైతులపేర్లు, భూముల వివరాలతో కూడిన ప్రకటన తేది : 28-4-2016 రోజున నవతెలంగాణ దినపత్రికలో ప్రచురితమైనది. ఇట్టి ప్రకటనలో క్రమ సంఖ్య 97 నుండి151 వరకు 4వ కాలమ్‌లో మొట్లగా ప్రచురితమైనది. దీనిని మెట్లగా సవరించి చదువుకోగలరు. గ్రామము : రామంచ గా ప్రచురిత మైనది. దీనిని గ్రామము : మల్యాల గా సవరించి చదువుకోగలరు.

50 రోజుల్లో ఆర్‌డీఎస్ పనులు పూర్తి

కర్నాటకతో హరీశ్ బృందం చర్చలు సఫలం

- త్వరలో దేవినేని ఉమతో చర్చలు
- పాలమూరుకు నారాయణపూర్ నుంచి తాగునీరు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి

ఆర్‌డీఎస్ పనులను 50 రోజుల్లో పూర్తి చేయడానికి కర్నాటక ప్రభుత్వం హామీ ఇచ్చింది. కర్నాటక నీటిపారుదల శాఖ మంత్రి ఎంబీ పాటిల్‌తో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి టి. హరీశ్‌రావు బృందం గురువారం బెంగుళూరు విధాన సభలో చర్చలు జరిపింది. మంత్రి హరీశ్‌రావుతోపాటు మహబూబ్‌నగర్ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రులు జూపల్లి కృష్ణారావు, డాక్టర్ లక్ష్మారెడ్డి, శాసనసభ్యుడు గువ్వల బాలరాజు , నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీధరరావు దేశ్‌పాండే బెంగుళూరు వెళ్ళారు. ఆర్‌డీఎస్ పనులకు కర్నూలు రైతుల నుంచి అడ్డంకులు రాకుండా చర్చలతో పరిష్కరించుకుందామని మంత్రి హరీశ్‌రావు ఆంధ్రప్రదేశ్ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుకు తెలిపారు. బెంగుళూరు నుంచే హరీశ్‌రావు ఫోన్‌లో ఉమతో మాట్లాడారు. మే 4 వ తేదీ తర్వాత చర్చలు జరపడానికి దేవినేని హామీ ఇచ్చారని మంత్రి కార్యాలయం ఒక విడదుల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్‌డీఎస్‌తో పాటు పులిచింతల ప్రాజెక్టు పునరావాస సమస్యలపై కూడా తెలంగాణ ఏపీ ప్రభుత్వాల మధ్య చర్చలు జరగనున్నాయని తెలిపారు. పొరుగు రాష్ట్రాలతో స్నేహ పూర్వక సంబంధాలు కోరుకుంటోందని మంత్రి హరీశ్‌రావు కర్నాటక మంత్రి పాటిల్‌తో అన్నారు. గోదావరి ప్రాజెక్టులపై మహారాష్ట్రతో జరిగిన ఒప్పందాల గురించి ఆయన వివరించారు. కర్నాటక, తెలంగాణ అంతరాష్ట్ర ప్రాజెక్టుగా ఉన్న రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ వివిధ కారణాలతో తెలంగాణ ప్రజలకు నీరందించ లేక పోతున్నదని హరీశ్‌రావు కర్నాటక మంత్రికి వివరించారు. గతంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన పనులు సైతం గత మూడేండ్లుగా పెండింగ్‌లో ఉన్నట్టు మంత్రి గుర్తు చేశారు. ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం 15.9 టీఎంసీల నీటి ద్వారా మహబూబ్‌నగర్ జిల్లాలో 87,500 ఎకరాలకు ఆర్‌డీఎస్ ద్వారా నీరందించాల్సి ఉండగా 5 నుంచి 6 టీఎంసీలు కూడా ప్రస్తుతం అందడం లేదని మంత్రి అన్నారు. సమైక్య పాలకుల నిర్లక్ష్యం వల్ల ఏనాడూ 20 వేల ఎకరాలకు కూడా సాగునీరందలేదన్నారు. ఆర్‌డీఎస్ ఆధునీకరణలో భాగంగా బ్యారేజీ ఎత్తు 15 సెంటీమీటర్లు పెంచడానికి, లైనింగ్ మరమ్మత్తు పనులకు సంబంధించి అప్పటి ఏపీ ప్రభుత్వం రూ. 72 కోట్లు మంజూరు చేయగా దీనిలో రూ. 59 కోట్లను కర్నాటక ప్రభుత్వం వద్ద డిపాజిట్ చేసినట్టు మంత్రి తెలిపారు. ఆనకట్ట ఎత్తు పెంపు పనులు ఎనిమిదేండ్లలో కేవలం 29 శాతం పూర్తయినట్టు మహబూబ్‌నగర్ జిల్లా మంత్రులు ఈ సమావేశంలో తెలిపారు. మొత్తం నాలుగు ప్యాకేజీల్లో నాలుగవ ప్యాకేజీ పూర్తయిందని వారు తెలిపారు. మొదటి ప్యాకేజీ అంచనా వ్యయం పెంచుతూ ప్రతిపాదనలు పంపితే నిధులు మంజూరు చేయడానికి అభ్యంతరం లేదని కర్నాటకకు తెలంగాణ స్పష్టం చేసింది.

జూరాలకు 3 టీఎంసీల నీరివ్వండి..

తీవ్ర కరవుతో కనీసం పవువులకు సైతం తాగునీరు లేక అల్లాడుతున్న మహబూబ్ నగర్ జిల్లాకు నారాయణపూర్ జలశయం నుంచి మూడు టీఎంసీల నీరు సరఫరా చేయాలని మంత్రుల బృందం కర్నాటక ప్రభుత్వాన్ని కోరింది. జూరాల ప్రాజెక్టుకు ఈ నీటిని విడుదల చేయాలని తెలంగాణ చేసిన విజ్ఞప్తికి కర్నాటక సానుకూలంగా స్పందించిందని మంత్రి హరీశ్‌రావు మీడయాకు తెలిపారు. కృష్ణా జల నిగమ్ అధికారులతోనూ. ముఖ్యమంత్రితోనూ మాట్లాడిన తర్వాత దీనిపై తుది నిర్ణయం తీసుకుంటామని కర్నాటక మంత్రి పాటిల్ హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.